క్లుప్తంగా

నేత్రదానం


కళావతి (ఫైల్)

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణం లోని సీతారాంనగర్ కాలనీకి చెందిన కళావతి (55) బుధ వారం అనారోగ్యంతో మృతి చెందగా ఆమె భర్త సీతారాంరెడ్డి కళావతి నేత్రాలను హైద రాబాద్‌కు చెందిన అగర్వాల్ ఐ బ్యాంక్ సంస్థ కు దానం చేశారు. ఈ మేరకు టెక్నీషియన్ ఆమె నేత్రాలను సేకరించి భద్రపరిచారు. భద్రాచలం పరిసర ప్రజల తమ కుటుంబ సభ్యుల మృతి చెందితే నేత్రాలను దానం చేయాలనుకునే వారు 7288084777 నంబర్‌ను సంప్రదించాలని ఆ సంస్థ బాధ్యుడు జానీ తెలిపారు.

ఉపాధి పనుల పరిశీలన


పనులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ మహాలక్ష్మి

అన్నపురెడ్డిపల్లి (చంద్రుగొండ): మండలం లోని భీమునిగూడెం, పెంట్ల, రాజాపురం గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీఓ మహాలక్ష్మి బుధవారం పరిశీలిం చారు. పనులు జరుగుతున్న తీరుతెన్నులను ఆమె కూలీలను అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశాల్లో సమస్యలుంటే వెంటనే పరిష్కరిం చాలని సిబ్బందికి ఆదేశించారు.

డిజిటలైజేషన్‌పై అవగాహన

మణుగూరు టౌన్: సింగరేణిలో నూతనంగా నియామకం కాబోయే ఉద్యోగుల వివరాలను డిజిటలైజేషన్‌తో నమోదు చేసే ప్రక్రియకు మణుగూరు ఏరియా పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపికై ంది. ఈ మేరకు కార్పొరేట్ డీజీఎం(ఎస్ఏపీ) వెంకటేశ్వర్లు అధికారులు, సంబంధిత సిబ్బం దికి జీఎం కార్యాలయ మందిరంలో డిజిటలైజే షన్ అంశాలపై బుధవారం అవగాహన కల్పిం చారు. ఏరియాలో ప్రీ హియరింగ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు డీజీఎం(పర్సనల్) సలగల రమేశ్ తెలిపారు.

పూల రవీందర్‌ను గెలిపించండి

చండ్రుగొండ: ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లా జాక్టో ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్‌ను గెలిపించాలని టీపీటీఏ రాష్ట్ర అధ్య క్షుడు కృష్ణుడు, ఏటీఏ రాష్ట్ర అధ్యక్షుడు జయ బాబు, టీడబ్ల్యూటీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాములు పిలుపునిచ్చారు. చండ్రుగొండలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగారపు జయరాం, ఇస్లా వత్ వీరన్న, పడిగే మురళీ, యాప మదన్మో హన్, భూక్యా లక్ష్మణ్, మనోహర్ పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి


మాట్లాడుతున్న తాతారావు

చర్ల: మిర్చి పంటలు సాగు చేసి తెగుళ్లతో దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభు త్వం తక్షణమే స్పందించి రైతులను ఆదు కోవాలని డిమాండ్ చేశారు. పార్టీ మండల కో కన్వీనర్ ఐనవోల్ పవన్‌కుమార్, నాయకులు ఎస్‌డీ అజీజ్, బుల్లబ్బాయి పాల్గొన్నారు.

సమావేశాన్ని జయప్రదం చేయండి

మణుగూరు టౌన్: ఈ నెల 22న చిక్కుడుగుం టలో జరిగే సీపీఐ భారీ సభను జయప్రదం చేయాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య అన్నారు. బుధవారం పార్టీ కార్యాల యంలో మండల, పట్టణ కార్యవర్గ సమావేశం లో ఆయన మాట్లాడారు. పార్టీ ఆవిర్భవించి వందేళ్లు అవుతున్న సందర్భంగా అమరవీరుల స్మారక పైలాన్ ఏర్పాటు చేశామన్నారు. నాయ కులు పుల్లారెడ్డి, లక్ష్మీకుమారి ఉన్నారు.

ఎంపీ జన్మదిన వేడుకలు

ములకలపల్లి: ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి జన్మదినం సందర్భంగా మండ లంకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు, మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి, పేటేటి నర్సిం హారావు, కరుటూరి కృష్ణ, గాడి తిరుపతిరెడ్డి, శగనపాటి రవి, పొన్నూరు హరి, భాస్కర్, గుంటూరు సాయి తదితరులు పాల్గొన్నారు.

చండ్రుగొండ: మండలకేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. భోజ్యానాయక్, సారేపల్లి శేఖర్, నల్లమోతు రమణ, కిరణ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, దారం గోవింద రెడ్డి, సురేష్, ఎండీ.ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

కట్టుబట్టలే మిగులుతున్నాయి..

ఏజెన్సీలో అగ్గిపుడితే అంతా బుగ్గే..

- వేసవి వస్తుండటంతో ఆందోళనలో ప్రజలు
- అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు ఎదురుచూపు
- ఎండాకాలమైనా ఫైరింజన్ ఏర్పాటుచేయాలని వేడుకోలు


అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన ఇల్లు

దుమ్ముగూడెం: వేసవికాలం వచ్చిందంటే గడ్డి, పూరిగుడిసె ఇళ్లల్లో ఉండే ప్రజలు కళ్లల్లో దీపాలు పెట్టుకుని గడపాల్సిన పరిస్థితి నెలకొంది. భద్రాచ లం డివిజన్‌లోని పూర్తి ఏజెన్సీ మండలమైన దుమ్ముగూడెంలో అగ్నిప్రమాదం సంభవిస్తే క్షణకాలంలో అంతా బుగ్గిపాలవుతున్న మండల కేం ద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు ప్రయత్నా లు చేయకపోవడం విస్మయం కలిగిస్తోంది. మండ లంలో 37 పంచాయతీల్లో వందకు పైగా గ్రామాలు ఉండగా ప్రతీ ఏడాది ఎండాకాలంలో జరిగే అగ్ని ప్రమాదాల్లో బాధితులు అన్ని కోల్పోయి కట్టుబట్టల తో మిగులుతున్నారు.

సరుకులు అందజేస్తున్నారే తప్పా..

ఏజెన్సీ గ్రామాల్లో ఎక్కువ శాతం గడ్డి, తాటాకు ఇళ్లు ఉన్నాయి. వీటిలో విద్యుత్ షార్ట్ షర్క్యూట్‌లు, ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి మంటలు ఇం టిని చుట్టు ముట్టి క్షణకాలంలో అంతా బూడిదవు తుంది. మండలంలోని రాజకీయ నాయకులు అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు ప్రయత్నాలు చేయ కపోవడం ఆవేదన కలుగజేస్తోందని ప్రజలు వాపో తున్నారు. ప్రమాదం సంభవించినప్పుడు వచ్చి పరామర్శించి సరుకులు అందచేసి పోతున్నారే తప్పా అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయట్లేదని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారు లు స్పందించి మండలంలో ఫైరింజన్ ఏర్పాటుకు ప్రయత్నాలు చేయాలని, లేనిపక్షంలో వేసవి కాలం నాలుగు నెలలు మండల కేంద్రంగా ఫైరింజన్ ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు.

భద్రాచలం నుంచి రావాల్సిందే...


మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

మండలంలో అగ్నిప్రమాదం సంభవిస్తే భద్రాచ లం నుంచి ఫైరింజన్ రావాల్సిందే. భద్రాచలం నుంచి 23 కి.మీ దూరంలో ఉన్న మండల ప్రధాన కేంద్రం లక్ష్మీనగరానికి ఫైరింజన్ రావాలంటే 46 నిమిషాలు పడుతుంది. అదే మారుమూల గ్రామా లైన మండలంలోని మారాయిగూడెం, పైదిగూ డెం, పర్ణశాల గ్రామాలకు ఫైరింజన్ వచ్చేసరికి పొగ, బూడిద తప్పా ఏమీ మిగలటం లేదని బాధి తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఎం డకాలం ఇంకా పూర్తిగా మొదలు కాకముందే ఇప్ప టికే డి.కొత్తగూడెం, పెద్ద నల్లబల్లి, పెద్ద ఆర్లగూ డెం గ్రామాల్లో పలు ఇళ్లు అగ్ని ప్రమాదానికి గుర వడంతో ఫైరింజన్ వచ్చే సరికి బాధితులు కట్టు బట్టలతో మిగిలారు. దుమ్ముగూడెం మండలం వరకే పరిస్థితి ఇలా ఉంటే ఇంకా చర్ల, వెంక టాపురం మండలాల్లో అగ్నిప్రమాదాలు సంభ విస్తే భద్రాచలం నుండి ఫైరింజన్ ఘటన స్థలానికి వెళ్లడానికి ఎంత సమయం పడుతుంది వెళ్లినా అక్కడ ఫైరింజన్ చేసేది ఏముంటుందో అర్థం చేసుకోవచ్చు

ఏజెన్సీపై పాలకుల చిన్నచూపు..



పాలకులు భద్రాచలం ఏజె న్సీపై చిన్నచూపు చూస్తు అభి వృద్ధి విషయంలో మీనవేషాలు లెక్కపెడుతున్నారు. ప్రతీ ఏడాది వేసవిలో అగ్ని ప్రమా దాలు సంభవించి ప్రజలు రోడ్డున పడుతున్నా పాలకుల్లో చలనం లేదు. పెద్ద మండలమైనా దుమ్ముగూడెంలో ఫైరింజన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రాలు ఇచ్చినా ఫలితం లేదు. ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సొంత మండలం కాబట్టి చొరవ తీసుకుని ఫైరింజన్ ఏర్పాటుకు కృషి చేయాలి.

– సోయం కామరాజు, ఏఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

ప్రజల ఆస్తులను కాపాడండి...



ఏజెన్సీ ప్రాంతమైన దుమ్ము గూడెం, చర్ల మండలాలు పూర్తిగా ఆదివాసీల ప్రజలతో నిండి అధికంగా పూరిళ్లే ఉం టాయి. ప్రతీ వేసవికి విద్యు దాఘాతం కారణంగా పదుల సంఖ్యలో ఇళ్లు కాలిపోయి కట్టుబట్టలతో నిర్వాసితులవుతున్నారు. దుమ్ముగూడెం మండల కేంద్రంలో ఒక్క ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేస్తే చుట్టుపక్కల ప్రజలకు అందుబాటు లో ఉండి ఆస్తి నష్టం జరగకుండా కొంతమేర కాపాడుకోవచ్చు.

– కోర్స నరేష్, ఆదివాసీ సేన రాష్ట్ర నాయకులు

ముస్లింల సమస్యలు పరిష్కరిస్తా..

- ఎమ్మెల్యే ఆదినారాయణ


ముస్లింలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జారే

చండ్రుగొండ: ముస్లిం మైనార్టీల సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండలకేంద్రంలోని మసీద్‌ను బుధ వారం ఆయన సందర్శించారు. కమ్యూనిటీహాల్ తోపాటు ఖబరస్తాన్‌కు చుట్టు ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మసీద్ కమిటీ బాధ్యులు కోరారు. స్పందించిన ఆయన సత్వరమే నిధులు మంజూరికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షుడు షమీహుస్సేన్, బాధ్యులు ఎస్‌కె. అహెమద్, యాకు బ్‌అలీ, సాబీర్, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

సమక్క సారలమ్మకు పూజలు..

అదేవిధంగా మండలంలోని బెండాలపాడు గ్రామ శివారు కనకగిరి అటవీప్రాంతంలో వేంచేసి ఉన్న సమ్మక్క సారలమ్మ దేవతలను ఎమ్మెల్యే ఆదినారాయణ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అడవిలో కాలినడకన దేవత దిమ్మెలకు చేరుకున్న ఎమ్మెల్యే భక్తుల సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. మల్లం కృష్ణయ్య, బొర్రా సురేష్, ఈసం నాగభూషణం, మహేష్ పాల్గొన్నారు.

నివాళి..

దమ్మపేట : మండలంలోని నాచారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు రాజులపాటి కోటిస్వామి మృతిచెందగా ఆయన మృతదేహానికి ఎమ్మెల్యే జారె పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మద్దిశెట్టి సత్య ప్రసాద్, నాయకులు, తదితరులు ఉన్నారు.

త్వరలో మరిన్ని ఏర్పాట్లు చేస్తా..

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు


పినపాక: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పాయం

పినపాక: మండల పరిధిలోని పినపాక గ్రామంలో నిర్వహిస్తున్న సడాలమ్మ జాతరకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. రానున్న రోజుల్లో ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులతో మరిన్ని ఏర్పాట్లు చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు, నాయకుల పాల్గొన్నారు.

శివాజీకి నివాళి..

మణుగూరు టౌన్: ఛత్రపతి శివాజీ జయంతి సంద ర్భంగా ప్రజాభవన్ కార్యాలయంలో ఆయన చిత్రప టానికి ఎమ్మెల్యే పాయం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకు లు, తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు యత్నం


ఐరన్ మెస్‌లను తీసుకెళ్తున్న ఫారెస్టు సిబ్బంది

అశ్వారావుపేటరూరల్: ఫారెస్ట్ చెక్ పోస్టు వద్ద ఆక్ర మణలను తొలగించేందుకు బుధవారం అటవీశాఖ సిబ్బంది భారీగా మోహరించగా, కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. పట్టణ కేంద్రంలోని రింగ్‌రోడ్ సెంటర్‌లో ఉన్న ఫారెస్టు చెక్ పోస్టుకు ఆనుకుని ఉన్న భూమిని సంబంధిత వారసులు 24 ఏళ్లుగా చిరు వ్యాపారు లకు అద్దెకు ఇస్తున్నారు. కొందరికి ఏళ్ల క్రితమే పట్టాదారుల వారసులు రిజిస్ట్రేషన్లు సైతం చేశారు. కాగా డ్రెయినేజీ, రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో ఇటీవల అర్‌అండ్‌బీ శాఖ అధికారులు చెక్‌పోస్టును తొలగించారు. ఈ క్రమంలోనే పట్టాదారు వారసుల నుంచి క్రయం పొందిన, అద్దెకు దుకాణాలు నిర్వ హించే వారు వెనుక ఉన్న ఫారెస్టు స్థలాన్ని ఆక్రమిస్తు న్నట్లు ప్రచారం జరిగింది. దీంతో అప్రమత్తమైన ఫారెస్టు రేంజర్ మురళితోపాటు దాదాపు మరో 50 మంది సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. ఫారెస్టు భూమిలో ఉన్న ట్రేలు, ఐరన్ మెస్‌లను స్వాధీనం చేసుకుని రేంజ్ ఆఫీస్‌కు తరలించారు. ఈ క్రమం లోనే భూమి వారసులు అక్కడికి రావడంతో అటవీ అధికారులు పోలీసులకు సమాచారం అందించారు. అదనపు ఎస్సై రామ్మూర్తి అక్కడకు చేరుకుని ఇరువ ర్గాలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. చివ రికి వివాదం కోర్టు పరిధిలో ఉండటంతో, పట్టా వార సులు రావడంతో కోర్టు తీర్పు వచ్చేదాకా ఫారెస్టు స్థలంలోకి రావొద్దని రేంజర్ చెప్పడంతో వివాదాం తాత్కాలికంగా సద్దుమణిగింది.

ప్రతిభను గుర్తించేందుకే 'బాలమేళా'


అశ్వారావుపేటరూరల్: ఎంఈఓను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు


దమ్మపేట: పట్వారిగూడెంలో..

అశ్వారావుపేటరూరల్: ప్రతిభను బయటకు తీసేం దుకు, వాటిని గుర్తించేందుకే బాలమేళా కార్యక్రమా న్ని నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ పొనగంటి ప్రసాద్ రావు అన్నారు. బుధవారం అశ్వారావుపేట బాలికల ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ పరిధిలోని పం డువారిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో బాల మేళా ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ పరిధిలోని విద్యార్థులు వస్తువులను, పరికరాలను సిద్ధం చేసి ప్రదర్శిం చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థు లంతా కలిసి ఎంఈఓను సన్మానించారు. కాంప్లెక్స్ హెచ్ఎం కొండలరావు తదితరులు ఉన్నారు.

దమ్మపేట: మండల పరిధిలోని పట్వారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ప్రభుత్వ ప్రాథ మిక పాఠశాల విద్యార్థులకు బాల మేళా కార్యక్ర మంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు, ఎంఈఓ కీసర లక్ష్మి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు మెచ్చు వెంకటేశ్వర్లు, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో సమావేశం

దుమ్ముగూడెం: మండలంలోని అధికారులతో స్థానిక తహసీల్‌లో తహసీల్దార్ అశోక్‌కుమార్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు, ఇరిగేషన్ ద్వారా రబీ పంట సాగుకు నీరు తరలింపు, కరెంట్ సమస్యలు, కొత్త రేషన్ కార్డులు, రైతుభరోసా తదితర విషయాలపై సమీక్షించారు. ట్రాన్స్‌కో ఏఈ మోహన్‌రెడ్డి, ఆర్‌ఐలు కల్లూరి వెంకటేశ్వరరావు, నరసిం హారావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మణుగూరు రూరల్: స్థానిక ఎంపీడీఓ కార్యాల యంలో మండల స్థాయి సమావేశం ఎంపీడీఓ శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, వ్యవసాయ, తాగునీటి సరఫరా, ఇరిగేషన్, పంచాయతీ, ఎన్‌పీడీ సీఎల్ విభాగాల అధికారులు సమావేశానికి హాజర్యయారు. సమన్వయం చేయడంతో పాటు ఎలాంటి సమస్యలు లేకుండా పనులు సజావుగా సాగాలని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

క్రీడలతో ఉల్లాసం..


మాట్లాడుతున్న జీఎం రాంచందర్

మణుగూరు టౌన్: క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం కలుగుతాయని ఏరియా జీఎం దుర్గం రాంచందర్ అన్నారు. బుధవారం ఏరియా లో సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో 22 నుంచి 23 వరకు జరిగే కోల్ ఇండియా టోర్నమెంట్‌కు ఎంపికై 10 రోజుల పాటు శిక్షణ పొందిన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. కొత్తగూడెంలో నిర్వహించ నున్న కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబర్చి సింగరేణి విజయ పతాకాన్ని ఎగుర వేయాలన్నారు. డీజీఎం (పర్సనల్) సలగల రమేశ్, అధికారులు అవినాష్, ఏఐటీయూసీ నాయకులు పుల్లయ్య, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు, వెస్లీ, రమేశ్ పాల్గొన్నారు.

సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలి


అవగాహన కల్పిస్తున్న ఎస్సై రంజిత్

మణుగూరు రూరల్ : విద్యార్థి దశ నుంచే యువత మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రంజిత్ అన్నారు. బుధవారం రామానుజవరం జెడ్పీహెచ్ఎస్‌లో సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత మత్తులో పడి బంగారు భవిష్యత్తును బలి చేసుకోవద్దన్నారు. తెలియని లింక్‌లు నొక్కడంతో అకౌంట్లలో డబ్బులు పోతాయన్నారు. అలాంటి సంఘటనలు జరిగినప్పుడు 1930 హెల్ప్‌లైన్ నం బర్‌కి డయల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం యశోద, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

భద్రాచలంటౌన్: పట్టణానికి చెందిన చిరువ్యాపారి మల్లేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్థికసాయం అందజే శారు. ఈ క్రమంలో బాధిత కుటుంబ సభ్యులు ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజును సంప్రదించగా రూ.20 వేలతో పాటు భద్రాచలం వ్యాపారస్తులు రూ.15 వేలు కలిపి బాధితుని ఖాతాలో జమచేశారు. ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు, ఫౌండేషన్ బాధ్యు లు పీవీ సత్యనారాయణ, షరీఫ్, కంభంపాటి సురే ష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీకి ఘన నివాళి


బూర్గంపాడు: నివాళులర్పిస్తున్న యువకులు


గుండాలలో..

బూర్గంపాడు: ఛత్రపతి శివాజీ మహారాజ్ జయం తిని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో బుధ వారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు స్థానిక యువకులు శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

గుండాల: శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను గుండాలలో ఘనంగా నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రామాలయం వద్ద శివాజీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి జయంతి నిర్వహించారు. సురేష్, శ్రావణ్, ముఖేష్, వల్లోజు సాగర్, గుండ బోయిన లక్ష్మీనారాయణ, మొక్క నరేందర్, యాసా రపు రవి, ప్రణీత్, చెన్న రాంబాబు, ఉపేందర్, రమే ష్, సిద్ధు, బొబ్బిలి శ్రీరామ్, ప్రమోద్, కిషోర్, భాను, జగదీష్, నునావత్ అర్జున్, వెంకట్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

మణుగూరు టౌన్: పట్టణంలో కేక్ కట్ చేసి ర్యాలీ నిర్వహించారు. వల్లభనేని రమణ, మానుకొండ రఘురాం, మాదాడి రాజేశ్, న్యాయవాది రుద్ర వెం కట్, రామారావు, చంద్రశేఖర్, ఏనిక బాలకృష్ణ, దాట్ల వంశీ, ఆనంద్ మోరియా పాల్గొన్నారు.

బడ్జెట్‌ను సవరించాలి..

- బడ్జెట్‌కు వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో నిరసనలు


ములకలపల్లి: మాట్లాడుతున్న కనకయ్య


భద్రాచలంఅర్బన్: నిరసనలో నాయకులు


చర్లలో..

➡ **ములకలపల్లి:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజావ్యతిరేక బడ్జెట్‌ను సవరించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. దేశవ్యాప్త నిరసనలో భాగంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మండలంలో నిరసన వ్యక్తం చేశారు. నాయకులు అన్నవరపు సత్యనారాయణ, ముదిగొండ రాంబాబు, యూసఫ్, నరాటి రమేశ్, నూపా భాస్కర్, నిమ్మల మధు, నకిరకంటి నాగేశ్వ రరావు, గోపగాని లక్ష్మీనర్సు, గద్దం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

➡ **భద్రాచలంఅర్బన్:** బడ్జెట్‌ను నిరసిస్తూ సీపీఎం , సీపీఐ, ప్రజాపంథా మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యం లో భద్రాచలం పట్టణం అంబేడ్కర్ సెంటర్లోని అమరవీరుల స్థూపాల వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీపీఎం పట్టణ కార్యదర్శి గద్దం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరు వెంకటేశ్వర్లు, ప్రజా పంథా జిల్లా నాయకులు కెచ్చల కల్పనలు మాట్లాడుతూ... కేం ద్ర ప్రభుత్వం కార్మికులు, రైతాంగం, పేదల సమ స్యలను విస్మరించిందన్నారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, నాయకు లు జీఎస్ శంకర్‌రావు, వై.వెంకట రామారావు, మా రెడ్డి శివాజీ, సాధనపల్లి సతీష్ కుమార్ పాల్గొన్నారు.

➡ **చర్ల:** బడ్జెట్‌లో ప్రవేశ పెట్టిన వార్షిక పద్దు గం దరగోళంగా, కార్పొరేట్ పెత్తందారులకు అనుకూ లంగా ఉందని దానిని సవరించాలని సీపీఐ డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో వామపక్షాల ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. నాయకులు అడ్డగర్ల తాతాజీ, నూపా పోతయ్య, నాగరాజు, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, శ్రీను, వెంకటేశ్వరరావు, సీతయ్య, నాగేశ్వరరావు, మచ్చా రామారావు, బాలాజీ, సమ్మక్క, చంటి తదితరులు పాల్గొన్నారు.

➡ **దమ్మపేట:** బడ్జెట్‌కు వ్యతిరేకంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పార్టీల నాయకులు, తమ పార్టీ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. నాయ కులు అమర్లపూడి రాము, దొడ్డా లక్ష్మీనారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, దుర్గమ్మ, కురసం ముత్యాలరావు, ధర్మ, వీరబాబు పాల్గొన్నారు.

➡ **గుండాల:** ఆళ్లపల్లి మండల కేంద్రంలో వామ పక్షాలు భగత్ సింగ్ సెంటర్లో నిరసన తెలిపారు. నాయకులు మెస్సు గోపాల్, రేసు ఎల్లయ్య, కొక్కు సారంగపాణి, ఈసం సమ్మన్న, వజ్జ పగడయ్య, కుంట సహదేవ్, రేసు సురేందర్, నరేష్, వెంకటే శ్వర్లు, కండె రాంబాబు, నాతి దుర్గేష్, గణేష్, శ్రీను, బట్టు ప్రసాద్, బత్తిని సత్యం, సుభద్ర, రాంబాబు, శేఖర్, సారయ్య ఉన్నారు.

➡ **చండ్రుగొండ :** మండలకేంద్రంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. స్థానిక ప్రధాన సెంటర్‌లోని జాతీయ రహ దారిపై ఆందోళన చేశారు. నాయకులు గార్లపాటి రామనాథం, పెద్దిని వేణు, ఉమర్, వరికూటి వెంక ట్రావ్, భీముడు, నాగుల్‌మీరా, పాల్గొన్నారు.

➡ **మణుగూరు టౌన్:** బడ్జెట్ నిరసిస్తూ సీపీఐ కార్యాలయం ఎదుట సీపీఐ, సీపీఎం, సీపీఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి, సత్ర పల్లి సాంబశివరావు, మధుసూదన్‌రెడ్డి, సుధాకర్, వెంకటేశ్వర్లు, ఆదర్ల రాములు, బొల్లం రాజు, నర్సయ్య, రాములు, వెంకన్న తదితరులు ఉన్నారు.


దమ్మపేటలో..


గుండాలలో..


చండ్రుగొండలో..